రాగం : పంతువరాళి
తాళం :

రచన : అన్నమయ్య
సంగీతం :
గానం :

# 162. ఆడరో పాడరో

ప॥ ఆడరో పాడరో అప్సరో గణము
వీడెమొ లిందరో విభవము నేడు
ఆడరో పాడరో అప్సరో గణము
వీడెమొ లిందరో విభవము నేడు
ఆడరో పాడరో అప్సరో గణము

చ॥1 కమలా రమణుని కల్యాణమునకు
తమినదె గరుడధ్వజమెసగే
కమలా రమణుని కల్యాణమునకు
తమినదె గరుడధ్వజమెసగే
తెమలుచు మ్రోసెను దివ్యదుందుభులు
గమనించరో దివిగల దేవతలు
తెమలుచు మ్రోసెను దివ్యదుందుభులు
గమనించరో దివిగల దేవతలు
ఆడరో పాడరో అప్సరో గణము
వీడెమో లిందరో విభవము నేడు

చ॥ వెలయగ లక్ష్మీ విభుని పెండ్లికిని

బలసి అంకురార్పణ మదివో

వెలయగ లక్ష్మీ విభుని పెండ్లికిని

బలసి అంకురార్పణ మదివో

కలగొననిచ్చేరు గంధాక్షతలవె

చెలగి గైకొనరో శ్రీవైష్ణవులు

కలగొననిచ్చేరు గంధాక్షతలవె

చెలగి గైకొనరో శ్రీవైష్ణవులు

ఆడరో పాడరో అప్సరో గణము

వీడెము లిందరో విభవము నేడు

చ॥2 బడి శ్రీ వేంకటపతికి శ్రీసతికి

అడరిన తలబాలందె నిదె

బడి శ్రీ వేంకటపతికి శ్రీసతికి

అడరిన తలబాలందె నిదె

నడచీ పరుషలు నానా ముఖముల

ముడుపులు చదువరో ముయిగా నరులు

నడచి పరుషలు నానా ముఖముల

ముడుపులు చదువరో ముయిగా నరులు

ఆడరో పాడరో అప్సరో గణము

వీడెము లిందరో విభవము నేడు

ఆడరో పాడరో అప్సర గణము